

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 22-07-2026 | సంపుటి - 30 | సంచిక - 59 | రూ : 4 | పేజీలు: 8


# కాగితాల్లో కాదు.. చేతల్లో చూపండి!

## హకీంపేటలో ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణాల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం

- పనులు మందకొడిగా సాగడంపై తీవ్ర అసంతృప్తి
- వచ్చే ఏడాది తరగతులు ఎలా ప్రారంభిస్తారంటూ అధికారులకు మందలింపు
- పనిచేయని వారిని ఇంటికి పంపాలని ఆదేశాలు





**హైదరాబాద్, 21 జూలై :** ‘‘నేను 25 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉంటున్నా. గుత్తేదారులు, అధికారుల పనితీరు ఎలా ఉంటుందో తెలుసు. పనులు అవుతున్నాయని మీరంతా కథలు చెబితే నమ్మే వ్యక్తిని కాదు. ఏడాది కిందట యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల పనులను ప్రారంభించారు. ఇంకా పిల్లర్ల దగ్గరే ఉన్నాయి. వచ్చే సంవత్సరం నుంచి ఇక్కడ తరగతులు ఎలా నిర్వహిస్తారు’’ అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఆయన వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌లో కొనసాగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. పనులు మందకొడిగా సాగుతున్నాయంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతిరెడ్డి జోక్యం చేసుకొని ‘‘నవంబరులోనే భూమి కేటాయింపులయ్యాయి. ఇక్కడ కొండలు, గుట్టలు ఉండటంతో ఆలస్యమైంది. ఇకపై పనుల్లో వేగం పెంచుతాం’’ అని బదులిచ్చారు. సీఎంవో ముఖ్యకార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ... తాను ఇటీవలే ఇక్కడికి వచ్చానని, అప్పుడు ఈమాత్రమైనా పనులు కాలేదన్నారు. గత 15 రోజుల నుంచే ప్రగతి కనిపిస్తోందన్నారు. దాంతో సీఎం జోక్యం చేసుకుంటూ... ‘‘యంగ్ ఇండియా భవన నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లు కేటాయించాం. డబ్బులు డ్రా చేయకుండానే పనులు జరుగుతున్నాయని కాగితాలపై లెక్కలు చూపిస్తే నమ్మను. నైపుణ్యమున్న కార్మికులు, పనివారు లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారు. పనిచేయని అధికారులను సత్వరమే విధుల్లోంచి తప్పించండి. పనులు ఆగితే సహించేది లేదు’’ అని కలెక్టర్ దీపక్ **తరువాయి 2లో**



# ఇది రేవంత్‌రెడ్డి సర్కారు తెచ్చిన కరవు

- కేసీఆర్‌కు పేరొస్తుందనే కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయట్లేదు
- రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు
- ఢిల్లీలో యువత కేంద్రాన్ని గడగడలాడిస్తున్నట్టే రాష్ట్రంలోనూ ఆ పరిస్థితులు రానున్నాయ్
- లక్సెట్టిపేట రైతు సదస్సులో కేటీఆర్

2లో



## అబద్ధాల పునాదుల మీదే భారాస రాజకీయాలు

2లో

## రాజకీయాలకు అతీతంగా.. ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన ప్రధాని



- 84వ వసంతంలోకి అడుగుపెట్టిన మల్లికార్జున ఖర్గే
- ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించిన ప్రధాని
- పలువురు కాంగ్రెస్ నేతలు కూడా ఖర్గేకు విషెస్ తెలిపారు

2లో



## సిక్కింలో ఘోర ప్రమాదం.. సొరంగంలో చిక్కుకొని 8 మంది మృతి

- నిర్మాణంలో ఉన్న సొరంగం పై విరిగిపడిన కొండచరియలు
- తీస్తా స్టేజ్-6 జలవిద్యుత్ ప్రాజెక్టులో భాగంగా సొరంగ నిర్మాణం
- సొరంగంలో ఇంకా 18 మందికిపైగా చిక్కుకున్నట్లు అనుమానం
- మీథేన్ వాయువు లీక్‌తో సహాయక చర్యలకు ఆటంకం
- ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాల సహాయక చర్యలు

2లో




## విద్యార్థుల ఆందోళనల వేళ.. నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



## ఉగ్రవాదం ఆపితేనే నదీ జలాలపై కొత్త ఒప్పందం

- ఉగ్రవాదం ఆపితేనే కొత్త ఒప్పందంపై చర్చిస్తామన్న ప్రభుత్వ వర్గాలు
- పాక్‌లో నీటి కొరతకు భారత్ కారణం కాదన్న కేంద్రం
- అంతర్గత సమస్యలే సమస్యకు కారణమని స్పష్టీకరణ
- ఉగ్రవాదంపై పాక్ చర్యలు చేపట్టడం లేదని వెల్లడి

2లో

## కాగ్ రీసెర్చ్ ఛాలెంజ్: పరిశోధనలతో లక్షలు గెలుచుకునే అద్భుత అవకాశం!



- కాగ్, ఐసీఎస్ఎస్ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పరిశోధన వ్యాసాల పోటీ
- దాదాపు కోటి రూపాయల విలువైన నగదు బహుమతులు అందించనున్న కాగ్
- యూజీ, పీజీ, డాక్టోరల్ విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనేందుకు అర్హులు
- రాష్ట్ర స్థాయి పోటీకి ఆగస్టు 31, జాతీయ స్థాయి పోటీకి సెప్టెంబర్ 30 ఆఖరి గడువు
- రాష్ట్ర, జాతీయ స్థాయిలో మొదటి మూడు స్థానాలకు లక్షల్లో నగదు బహుమతులు

# కాగితాల్లో కాదు.. చేతల్లో చూపండి!

(మొదటిపేజీ తరువాయి)

ఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతిరెడ్డి జోక్యం చేసుకొని ''నవంబరులోనే భూమి కేటాయింపులయ్యాయి. ఇక్కడ కొండలు, గుట్టలు ఉండటంతో ఆలస్యమైంది. ఇకపై పనుల్లో వేగం పెంచుతాం'' అని బదులిచ్చారు. సీఎంవో ముఖ్యకార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ... తాను ఇటీవలే ఇక్కడికి వచ్చానని, అప్పుడు ఈమాత్రమైనా పనులు కాలేదన్నారు. గత 15 రోజుల నుంచే ప్రగతి కనిపిస్తోందన్నారు. దాంతో సీఎం జోక్యం చేసుకుంటూ... ''యంగ్ ఇండియా భవన నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లు కేటాయించాం. డబ్బులు డ్రా చేయకుండానే పనులు జరుగుతున్నాయని కాగితాలపై లెక్కలు చూపిస్తే నమ్మను. నైపుణ్యమున్న కార్మికులు, పనివారు లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తారు. పనిచేయని అధికారులను సత్వరమే విధుల్లోంచి తప్పించండి. పనులు ఆగితే సహించేది లేదు'' అని కలెక్టర్ దీపక్ తివారీని ఆదేశించారు. అన్ని నిర్మాణాలు పిల్లర్ల స్థాయిలోనే కనిపిస్తున్నాయని, ఇంత పెద్ద హబ్‌లో ఎక్కడైనా ఒక శ్లాబ్ కనిపించిందా? అంటూ ఉన్నతాధికారులు శ్రీధర్, గణపతిరెడ్డిలను సీఎం ప్రశ్నించారు. వారు స్పందిస్తూ... వైద్య కళాశాలకు సంబంధించిన బాలికల హాస్టల్ భవనం శ్లాబ్ పనులు పూర్తయ్యాయని సమాధానమిచ్చారు. కార్మికులు తక్కువగా ఉన్నారని, శ్లాబ్‌లు ఎలా వేస్తారని సీఎం రేవంత్ ప్రశ్నించగా... వారం కిందట 300 మంది కార్మికులుండగా ప్రస్తుతం మరో 100 మందిని పెంచడంతోపాటు ఉదయం, సాయంత్రం రెండు షిఫ్టుల్లో పనులు చేసేలా ప్రణాళికలు రూపొందించామని బదులిచ్చారు. విద్యుత్తు వెలుగులే లేవని, రాత్రివేళ పనులెలా చేస్తారని సీఎం ప్రశ్నించగా... ప్రణాళిక వేసుకున్నామని వారు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి పనులు మొదలయ్యేలా చూడాలని, కార్మికులు 12, 13 గంటల వ్యవధిలో రెండు విడతల్లో పనిచేసేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఇకపై నెలలో ఒకట్రెండు రోజులు హకీంపేట హబ్‌లోనే ఉండేలా రాత్రి బసకు ఏర్పాట్లు చేయాలని కడా అధికారి వెంకట్‌రెడ్డిని ఆదేశించారు.

*** మాజీ సైనికోద్యోగులను నియమించండి...**

''ఇక్కడ చేస్తున్న పనులపై పర్యవేక్షణ కొరవడినట్లు అర్థమవుతోంది. ఇలాగైతే ఏ పనీ చేయలేం. సత్వరమే పది మంది కార్మికులకు ఒకరు చొప్పున మాజీ సైనిక ఉద్యోగులు, విశ్రాంత పోలీసు అధికారులను నియమించండి. యువ ఇంజినీర్లనూ నియమించుకొని బాధ్యత అప్పజెప్పాలి. ప్రపంచం మొత్తం హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌ను ఆదర్శంగా తీసుకొనేలా తీర్చిదిద్దాలి'' అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

*** వచ్చే బుధవారం నాటికి ఇళ్ల పట్టాలివ్వండి...**

''రైతులు వారి విలువైన భూములను ఎడ్యుకేషన్ హబ్ కోసం ఇచ్చారు. వారికి ఇళ్ల పట్టాలు కేటాయించి చాలా కాలమైంది. క్షేత్రస్థాయిలో ప్లాట్లు చూపించి భరోసా కల్పించాల్సి ఉంది. ఎక్కడ ఆలస్యం అవుతోంది... ఇంకా ఎందుకివ్వడం లేదు. వచ్చే బుధవారం నాటికి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించండి. అలాగే... పైరవీలు, రాజకీయాలకు తావులేకుండా డ్రా పద్ధతిలో పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించే బాధ్యతను కలెక్టర్ పూర్తి చేసి నివేదిక సమర్పించాలి'' అని సీఎం స్పష్టంచేశారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన సాయంత్రం 6 నుంచి రాత్రి 11 గంటల వరకు సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.

## రాజకీయాలకు అతీతంగా..

# ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన ప్రధాని

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గేకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 84వ ఏట అడుగుపెట్టిన ఖర్గేకు భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రధాని ఆకాంక్షించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ప్రధాని మోదీ తన సందేశాన్ని పంచుకున్నారు. "రాజ్యసభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మల్లికార్జున ఖర్గే గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు భగవంతుడు దీర్ఘాయువును, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. ప్రధానితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సైతం ఖర్గేకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయన చేస్తున్న సేవలను గుర్తుచేస్తూ రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవర అభినందనలు తెలియజేశారు. పార్టీ పట్ల, రాజ్యాంగం పట్ల ఖర్గేకు ఉన్న అంకితభావాన్ని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఎంపీ మాణిక్యం ఠాగూర్ కొనియాడారు. 1942 జూలై 21న కర్ణాటకలోని బీదర్ జిల్లాలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఖర్గే, సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో విశేష అనుభవం గడించారు. పలుమార్లు ఎమ్మెల్యేగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం కర్ణాటక నుంచి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022లో ఆయన కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. రాజకీయాల్లో ఇలాంటి సందర్భాల్లో పార్టీలకు అతీతంగా శుభాకాంక్షలు తెలుపుకోవడం ఒక ఆరోగ్యకరమైన సంప్రదాయంగా వస్తోంది.

# సిక్కింలో ఘోర ప్రమాదం.. సొరంగంలో చిక్కుకొని 8 మంది మృతి

సిక్కింలో నిర్మాణంలో ఉన్న జలవిద్యుత్ ప్రాజెక్టు సొరంగంలో భారీ ప్రమాదం చోటు చేసుకుంది. కొండచరియలు విరిగిపడటంతో సొరంగం కూలిపోయి, మీథేన్ వాయువు లీకైంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎనిమిది మంది మృతి చెందారు. 12 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మరో 18 మందికిపైగా సొరంగంలో చిక్కుకుపోయినట్లు అధికారులు భావిస్తున్నారు. వారిని రక్షించేందుకు సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి. దక్షిణ సిక్కింలోని సమర్‌డుంగ్‌లో తీస్తా స్టేజ్ 6 జలవిద్యుత్ ప్రాజెక్టులో భాగంగా పటేల్ ఇంజినీరింగ్ సంస్థ ఈ సొరంగాన్ని నిర్మిస్తోంది. మీథేన్ వాయువు లీక్ వల్ల సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. వాయువు మోతాదు ఎక్కువగా ఉండటంతో చిక్కుకుపోయిన కార్మికులు ఉన్న ప్రాంతానికి సహాయక బృందాలు చేరుకోలేకపోతున్నాయి. జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్), రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), సిక్కిం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంయుక్తంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. సొరంగం లోపల పెద్ద పేలుడు లాంటి శబ్దం వినిపించడంతో బయటకు పరుగులు తీశామని బయటపడిన కార్మికులు చెప్పినట్లు అధికారులు వెల్లడించారు. అయితే కొండచరియలు ఎందుకు విరిగిపడ్డాయన్నది ఇంకా తెలియరాలేదని పేర్కొన్నారు. సొరంగంలో చిక్కుకుపోయిన వారి సంఖ్యపై కూడా ఇంకా

# విద్యార్థుల ఆందోళనల వేళ.. నీట్ లీక్‌పై ప్రధాని కీలక వ్యాఖ్యలు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారికి అత్యంత కఠినమైన శిక్ష విధించాలని ఆయన పిలుపునిచ్చారు. పేపర్ లీక్‌లను నిరోధించడం జాతీయ బాధ్యత అని ఉద్ఘాటించారు. ఇవాళ జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేని పటిష్ఠమైన (ఫూల్‌ప్రూఫ్) వ్యవస్థను నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధాని కోరినట్లు రిజిజు తెలిపారు. చట్టసభల్లో ప్రభుత్వానికి మద్దతుగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ఐక్యంగా ఉండాలని ప్రధాని కోరారు. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా పార్లమెంటులో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, దేశ భవిష్యత్తు, యువత సంక్షేమం కోసం ఎంపీలందరిపైనా ఉమ్మడి బాధ్యత ఉందని మోదీ అన్నట్లు రిజిజు వివరించారు. నీట్ కుంభకోణంపై విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ప్రధాని వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నిన్న పార్లమెంటు వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన వందలాది మంది విద్యార్థులపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించి, లాఠీఛార్జ్ చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను 'బొద్దింకలతో' పోల్చిన వ్యాఖ్యల నేపథ్యంలో ఏర్పడిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తోంది. నీట్ పేపర్ లీక్ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వం స్పందించిందని, నిందితుల అరెస్టులకు దారితీసిందని ప్రధాని చెప్పినట్లు రిజిజు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే తిరిగి పరీక్ష నిర్వహించామని మోదీ నొక్కిచెప్పారన్నారు. మరోవైపు ఈ ఉద్యమానికి మద్దతుగా 21 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులపై పోలీసుల దమనకాండను చూశాక, ఆసుపత్రి నుంచే తన దీక్షను కొనసాగిస్తానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే.. తమను ప్రభుత్వం చర్చలకు పిలిచిందని, కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో తమ నేతలు సమావేశమై డిమాండ్లతో కూడిన లేఖను సమర్పించారని సీజేపీ తెలిపింది. ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగిందని అంగీకరించిన నడ్డా, చర్చల

# ఉగ్రవాదం ఆపితేనే నదీ జలాలపై కొత్త ఒప్పందం

ఆరు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న సింధూ నదీ జలాల ఒప్పందంపై భారత్ కీలక వైఖరి వెల్లడించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న రూపంలో ఈ ఒప్పందం మళ్లీ అమల్లోకి వచ్చే అవకాశమే లేదని ప్రభుత్వ వర్గాలు తేల్చి చెప్పాయి. భవిష్యత్తులో నదీ జలాల పంపిణీపై ఏదైనా కొత్త వ్యవస్థ ఏర్పడాలంటే.. పాకిస్థాన్ ఉగ్రవాదానికి పూర్తిగా స్వస్తి చెప్పాల్సిందేనని స్పష్టం చేశాయి. ప్రస్తుత ఒప్పందం నుంచి పూర్తిగా వైదొలగే ఆలోచన కూడా భారత్‌కు లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. అయినప్పటికీ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే ఏ అంతర్జాతీయ ఒప్పందాన్నైనా రద్దు చేసుకునే హక్కు సార్వభౌమ దేశంగా భారత్‌కు ఉంటుందని పేర్కొన్నాయి. ఇకపై పాకిస్థాన్ తీసుకునే చర్యలపైనే ఒప్పంద భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపాయి. ఒప్పందం నిలిపివేయడం వల్ల పాక్‌లో నీటి కొరత ఏర్పడిందన్న ఆరోపణలను కూడా భారత్ కొట్టిపారేసింది. ఆ దేశంలో నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉండటం, లీకేజీలు, రాష్ట్రాల మధ్య జల వివాదాలే అసలు సమస్యలని వివరించింది. అంతర్గత వైఫల్యాలను భారత్‌పై నెట్టివేసేందుకు ఇస్లామాబాద్ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించింది. ఉగ్రవాద నిర్మూలన విషయంలో కూడా పాకిస్థాన్ ఎలాంటి విశ్వసనీయ చర్యలు తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఐక్యరాజ్యసమితి నిషేధిత జాబితాలో ఉన్న వ్యక్తులు, సంస్థలు ఇప్పటికీ అక్కడ బహిరంగంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని తెలిపాయి. నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాద కదలికలు కొనసాగుతున్నట్లు భారత భద్రతా సంస్థలకు సమాచారం అందుతోందని వెల్లడించాయి.

# ఇది రేవంత్‌రెడ్డి సర్కారు తెచ్చిన కరవు

ఆదిలాబాద్ : తెలంగాణ కరవు కోరల్లో చిక్కుకోవద్దనే ఉద్దేశంతో కేసీఆర్ కాళేశ్వరం కట్టారని.. ఈ ప్రాజెక్టు కరవుకు పరిష్కారమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం అంకత్‌పల్లిలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన రైతు సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ ఏడాది మే 5న మంచిర్యాల జిల్లాలో గోడ కూలి నలుగురు రైతులు మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 'ధాన్యాన్ని అమ్ముకునేందుకు వచ్చిన నలుగురు రైతులు చనిపోతే వారిని ఆదుకోవాలనే ధ్యాస ఈ ప్రభుత్వానికి లేదు. నలుగురు రైతుల్లో కేవలం ఒక్కరికే రైతు బీమా ఇచ్చారు. మిగతా ముగ్గురిని పట్టించుకోలేదు' అని విమర్శించారు. ''ఇప్పుడొచ్చిన కరవు.. కాంగ్రెస్ పార్టీ కావాలని తెచ్చిన కరవు. పుట్టెడు బాధలో ఉన్న కర్షకులపై రేవంత్‌రెడ్డి సర్కారు బలవంతంగా రుద్దుతున్న కరవు. ఈ సర్కారు రైతుల విషయంలో అన్ని రకాలుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. భారాస ప్రభుత్వ హయాంలో రైతు బంధును పక్కాగా అమలు చేశాం. రూ.73 వేల కోట్లు ఇచ్చాం. ఈ సర్కారు గడిచిన 31 నెలల్లో ఇప్పటికే నాలుగు సార్లు రైతుభరోసాను ఎగ్గొట్టింది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. రైతు ఒక ఫోన్ కొడితే పొలం వద్దకే దుకాణదారులు ఆటోలో ఎరువుల బస్తాను పంపేవారు. ఇప్పుడు షాప్‌లో ఉండే యూరియాను యాప్‌లో పెట్టినా కర్షకులకు అందడం లేదు. అన్నదాతలు కరెంట్, సాగునీరు రూపంలో ఎన్నోకష్టాలు పడుతున్నారు'' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## కాగ్ రీసెర్చ్ ఛాలెంజ్

# పరిశోధనలతో లక్షలు గెలుచుకునే అద్భుత అవకాశం!

దేశంలోని యువతలో పరిశోధన నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్) సంయుక్తంగా ఒక భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. విద్యార్థుల కోసం 'కాగ్‌ఐసీఎస్ఎస్ఆర్ పరిశోధన వ్యాసాల పోటీ'ని ప్రకటించాయి. ఈ పోటీల కోసం కాగ్ కార్యాలయం దాదాపు రూ.1 కోటి విలువైన ప్రైజ్ మనీని అందిస్తుండటం విశేషం. ప్రభుత్వ ఆడిటింగ్, జవాబుదారీతనం, ఆధారాలతో కూడిన విధాన రూపకల్పన వంటి కీలక అంశాలపై యువ పరిశోధకులలో అవగాహన పెంచడమే ఈ పోటీల ప్రధాన లక్ష్యం.

*** పాల్గొనేందుకు ఎవరు అర్హులు?.. గడువు తేదీలు**

గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) లేదా డాక్టోరల్ (పీహెచ్‌డీ) కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఎవరైనా ఈ పోటీలో పాల్గొనవచ్చు. రాష్ట్ర స్థాయి పోటీల కోసం తమ పరిశోధన పత్రాలను ఆగస్టు 31వ తేదీలోపు సమర్పించాల్సి ఉంటుంది. ఇక జాతీయ స్థాయి పోటీలకు సెప్టెంబర్ 30వ తేదీని చివరి గడువుగా నిర్ణయించారు.

**పరిశోధన చేయాల్సిన అంశాలు ఇవే..**

* విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కింది అంశాలలో ఏదైనా ఒకదానిపై పరిశోధన వ్యాసం రాయవచ్చు.

* ఫిస్కల్ ఫెడరలిజం, పాలన: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలు, వాటి పాలనా తీరు.

* సామాజిక రంగంపై వ్యయం: విద్య, వైద్యం వంటి సామాజిక రంగాలపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చు.

* నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఎంఎస్ఎంఈలు: యువతలో నైపుణ్యాలు పెంచడం, ఉపాధి అవకాశాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి.

* పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల సాధికారత: పంచాయతీలు, మున్సిపాలిటీలకు మరిన్ని అధికారాలు, నిధులు బదలాయించడం ద్వారా వాటిని బలోపేతం చేయడం.

**పరిశోధన పత్రం ఎలా ఉండాలి?**

పోటీలో పాల్గొనేవారు తమ పరిశోధన వ్యాసాన్ని పీడీఎఫ్ (PDF) ఫార్మాట్‌లో మాత్రమే సమర్పించాలి. యూజీ, పీజీ విద్యార్థులు 4,000 నుంచి 5,000 పదాల మధ్య, డాక్టోరల్ విద్యార్థులు 5,000 నుంచి 6,000 పదాల మధ్య వ్యాసాన్ని రాయాలి. ప్రతి పరిశోధన పత్రంలో పరిచయం, నేపథ్యం, సమస్య విశ్లేషణ, లక్ష్యాలు, అనుసరించిన పద్ధతి, డేటా విశ్లేషణ, ముగింపు, విధానపరమైన సూచనలు వంటివి కచ్చితంగా ఉండాలని నిర్వాహకులు స్పష్టం చేశారు.

**ఎంపిక ప్రక్రియ.. బహుమతులు**

ఈ పోటీలు పలు దశల్లో జరుగుతాయి. గడువు ముగిసిన తర్వాత వచ్చిన ఎంట్రీలన్నింటినీ నిపుణుల కమిటీలు క్షుణ్నంగా పరిశీలిస్తాయి. రచయితల వివరాలు తెలియకుండా వ్యాసాలను మూల్యాంకనం చేసే "బ్లైండ్ రివ్యూ" పద్ధతిని అనుసరిస్తారు. ఈ సమీక్షల ఆధారంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ఉత్తమమైన మూడు వ్యాసాలను ఎంపిక చేసి విజేతలకు భారీ నగదు బహుమతులు అందజేస్తారు.

**రాష్ట్ర స్థాయి విజేతలకు:**

ప్రథమ బహుమతి: రూ. 75,000
ద్వితీయ బహుమతి: రూ. 50,000
తృతీయ బహుమతి: రూ. 25,000

**జాతీయ స్థాయి విజేతలకు:**

ప్రథమ బహుమతి: రూ. 1,25,000
ద్వితీయ బహుమతి: రూ. 1,00,000
తృతీయ బహుమతి: రూ. 75,000

ప్రభుత్వ పాలన, ప్రజా విధానాలకు సంబంధించిన కీలక అంశాలపై తమ ఆలోచనలను పంచుకుంటూ పరిశోధన నైపుణ్యాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు ఇదొక గొప్ప అవకాశమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అబద్ధాల పునాదుల మీదే భారాస రాజకీయాలు

హైదరాబాద్: తమ ప్రభుత్వంపై విమర్శలు చేసేముందు.. పదేళ్ల పాలనలో మీరేం చేశారో ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని భారాస నేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హితవు పలికారు. అబద్ధాల పునాదుల మీదే భారాస రాజకీయాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. కరవు పరిస్థితుల్లో రైతులకు అండగా నిలబడాల్సిందిపోయి.. రాజకీయాలు చేయడం దురదృష్టకరమంటూ మండిపడ్డారు. వర్షాభావ పరిస్థితులపై హనుమకొండ కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ ఐదేళ్లపాటు నీటిపారుదలశాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి అవగాహన లేకుండా మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రాకు నీళ్లివ్వడానికి ఇక్కడ నీటిని ఎత్తిపోయడం ఆపేశారని చెప్పడం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో అసెంబ్లీలో పూర్తిస్థాయి చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. వరంగల్ సమీక్షలో చర్చించిన అంశాలను మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ప్రధాన ప్రతిపక్షం నిర్మాణాత్మక సూచనలు చేస్తే తప్పకుండా అమలు చేస్తామని పేర్కొన్నారు. విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, మురళీనాయక్, గండ్ర సత్యనారాయణ, దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి దేవసేన, పలు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**దక్షిణాదిపై ఎల్‌నినో ప్రభావం**

తెలంగాణ సహా దక్షిణాదిపై ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉందని, సాధారణం కన్నా వర్షపాతం తగ్గే అవకాశాలున్నాయని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 'కరవు పరిస్థితులపై ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తూనే అవసరమైన చర్యలు చేపడుతుంది' అని పేర్కొన్నారు.

# విద్యార్థుల మరణానికి దారి తీసిన నీట్ పరీక్ష రద్దు




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : నీట్ పరీక్ష పత్రం లీక్ అయిందనే పేరుతో పరీక్ష రద్దు చేయడం ద్వారా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం మహబూబాబాద్ తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా నిర్దేశించి ఆయన ప్రసంగించారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సంవత్సరాలు తరబడి కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థులు దాన్ని రద్దు చేయడం వలన తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని, నీటి పరీక్ష రద్దు కారణంగా ఇప్పటివరకు 20 మంది మరణించారని, దీనికి కేంద్ర ప్రభుత్వం, ప్రధానంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి బాధ్యత వహించాల్సి ఉందని అన్నారు. దీని గురించి కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ నిన్న ఢిల్లీలో పార్లమెంటు వరకు ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థి,యువకులపై పాశవికంగా లాఠీచార్జి చేసి, భాష్ప వాయు గోళాలు ప్రయోగించి అనేక మందిని గాయపరిచారని, వందలాదిమందిపై తప్పుడు కేసులు బనాయించారని ఆయన ఆరోపించారు. బిజెపి వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్తేను అరెస్టు చేసి ఎక్కడ ఉంచారో కూడా చెప్పడం లేదని ఆయన అన్నారు. జరిగిన తప్పిదానికి బాధ్యత వహించాల్సిన కేంద్ర ప్రభుత్వం బాధితులపైనే నిందలు వేస్తూ ధమన కాండకు పూనుకుంటున్నదని ఆయన అన్నారు. పార్టీ జిల్లా నాయకులు హలావత్ లింగ్యా అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పార్టీ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు నేతకాని రాకేష్, రామగిరి బిక్షం, ఏపూరి వీరభద్రం, సామ పాపయ్య, పర్వత కోటేష్, మున్విత, భూక్యా రాము, కుక్కమూడి యాకయ్య, పట్టాభి మల్లేశం, సురేష్, లింగన్న,కొదుమూరి నాగేశ్వరరావు,సజ్జ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఓతో కలిసి ఇంటింటికీ సర్ ఫారాల పంపిణీ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్ ) ప్రక్రియలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఎల్ఓతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ సర్ ఫారాన్ని పూర్తిస్థాయిలో, ఎలాంటి తప్పులు లేకుండా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని వారు సూచించారు. ఫారం సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల బూత్ లెవెల్ పర్యవేక్షకులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, దొంతుల శ్రీనివాస్, చిట్యాల టౌన్ అధ్యక్షుడు గంగాధర రవీందర్, మాజీ సర్పంచ్ చిలుకల రాయకోమురు, మాజీ ఎంపీటీసీలు దబ్బెట అనిల్, కట్కూరి పద్మ, నరేందర్, బుర్ర శ్రీనివాస్, ఏలేటి రామయ్యపల్లి సర్పంచ్ కొడారి అశోక్, మాజీ ఎంపీటీసీ గుర్రపు సునీత తిరుపతి, వార్డు సభ్యులు శనిగరపు మొగిలి, అల్లం రాజు, బుర్ర మల్లేష్‌గౌడ్‌తో పాటు పలువురు ఓటర్లు పాల్గొన్నారు.

## ఏసీ రెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభను విజయవంతం చేయాలి

: **జోగు ప్రకాష్**



జనగామ, ప్రజాస్ఫూర్తి : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ ఏసీ రెడ్డి న రసింహారెడ్డి 35వ వర్ధంతి సందర్భంగా 26వ తేదీన సాయంత్రం 5 గంటలకు ఏ సీ రెడ్డి నగర్ లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీ ఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పి లుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవా రం వర్ధంతి సభకు సంబంధించిన కర పత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన శాఖ కార్యదర్శుల సమా వేశంలో జోగు ప్రకాష్ మాట్లాడుతూ తె లంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమి కోసం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం, సామాజిక సమానత్వం కోసం ఏసీ రెడ్డి నరసింహా రెడ్డి విశేష పాత్ర పో షించారని అన్నారు. ఈ సభకు సీపీఎం రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యుడు ఎం.డి అబ్బాస్,జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డితో పాటు పార్టీ జిల్లా, పట్టణ నాయ కులు హాజర వుతారని తెలిపారు.కార్య క్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత, శాఖ కార్యదర్శులు బూడిది అం జమ్మ, రాగల్ల అంజయ్య, బిట్ల లక్ష్మి,పా ము భిక్షపతి, మల్లయ్య,ఎల్లమ్మ, సుగు ణ, పోశయ్య,బాలు,పారి జాత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి ఆగ్రో రైస్ మిల్ ఇండస్ట్రీస్ లో తనిఖీలు

* **జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద***



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: విజిలెన్సు అండ్ ఎన్ఫోర్స్మెంట్ టీం, రామచంద్రాపురం, మెదక్ జిల్లా పౌర సరఫరల అధికారి, అసిస్టెంట్ పౌర సరఫరల అధికారి, ఇన్స్పెక్టర్ (సివిల్ సప్లై) వారు సంయుక్తంగా కలిసి మెదక్ జిల్లా లోని కుల్చారం మండలం, గ్రామం లో గల శ్రీ సత్య సాయి ఆగ్రో రైస్ మిల్ ఇండస్ట్రీస్ లో తనిఖీలు చేయడం జరిగింది. ఈ తనిఖిలలో ఖరీఫ్ (202526) సీజన్ కి సంబదించిన 3029.960 మెట్రిక్ టన్నుల ధాన్యం (75, 749 బ్యాగులు) తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తక్కువగా ఉన్న 3029.960 MT's ధాన్యం యొక్క విలువ 7,17,79,752.40/. తదుపరి సదరు రైస్ మిల్ యజమాని అయిన డి. శ్రీనివాస్ పై ఈసీ యాక్ట్ 1955 కింద 6A కేసు నమోదు చేసి, తదుపరి చర్యల కొరకు మెదక్ జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించడం జరిగిందనీ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.

## నేడు పంచశీలకాలనీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : రంగారెడ్డినగర్ డివిజన్ పరిది పంచశీలకాలనీలోని రాజ్యలక్ష్మి ఇండస్ట్రీస్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రగతి, వై.కిషన్ రావు బాలనగర్ లయన్స్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో బుధవారం ఉచిత నేత్ర,శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రగతి అధ్యక్షులు లయన్ డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 పది గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరంలో పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## ప్రతి ఓటు కీలకమే

* **పిసిసి అబ్జర్వర్ లింగోజీ**



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం : చుంచుపల్లి మండలంలో గల విద్యానగర్ కాలనీ గ్రామం నందు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పాటు బిఎల్ఎలు, సూపర్వైజర్స్ తో సర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి అధ్యక్షత సమావేశ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి పిసిసి అబ్జర్వర్ లింగోజీ పాల్గొని ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పార్టీ శ్రేణులు బాధ్యతగా పనిచేయాలని , ప్రతి ఓటు కీలకమే అని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఎల్ఏలు పాల్గొన్నారు .

## ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి : రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి అదనపు కార్యదర్శి డా. ఇలంబర్తి, శాంతిభద్రతలు, రవాణా, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు, రవాణా, ఆర్అండ్‌బీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలను ప్రతినెలా నిర్వహించాలని, టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు అంబులెన్సులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించి సత్వర వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించి, సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూపాలపల్లి ఐడీఓసీ కార్యాలయం నుంచి సమావేశంలో పాల్గొన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి భద్రతా చర్యలు చేపడుతున్నామని, ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్ ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమావేశంలో పోలీసు, రవాణా, ఆర్అండ్‌బీ, జాతీయ రహదారుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలి

**: జన విజ్ఞాన వేదిక**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘణపురం మండలం, నాగా రం లో ఇటీవల రాత్రి వేళల్లో గుర్తుతెలి యని వ్యక్తులు కొందరి ఇండ్ల ముందు, కూడళ్లలో గుడ్లు, నిమ్మకాయలు,కుంకు మ కలిపిన బియ్యాన్ని వేయడంతో గ్రా మస్థులు భయాందోళనలకు గురవుతు న్న నేపథ్యం లో, ప్రజల్లో అవగాహన క ల్పించేందుకు జన విజ్ఞాన వేదిక, పోలీ సు శాఖ సంయుక్తంగా సోమవారం రాత్రి గ్రామ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఇటువం టి చర్యలు మూఢనమ్మకాలను ప్రోత్స హించేందుకు కొందరు చేసే పనులేనని, ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుం డా శాస్త్రీయ దృక్పథంతో వ్యవహరిం చాలని సూచించారు. అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పో లీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యు లు కల్నల్ మాచర్ల భిక్షపతి, ఎస్ఐ శ్రవ ణ్ కుమార్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రావు, బాధ్యులు సానికే సత్తయ్య, కనకయ్య, యాదగిరి, గ్రామ సర్పంచ్ ఉప్పలమ్మ, ఉపసర్పంచ్ హరీష్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొ న్నారు.

## జిల్లాలో పరిశుభ్రతకు ఎస్‌జే-స్కోర్ అమలు

* **గ్రామ పంచాయతీల్లో నెలవారీ 100 మార్కుల మూల్యాంకనం**
* **కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, తాగునీటి భద్రత, దోమల నివారణ, ఓడీఎఫ్ స్థిరత్వం, ప్రజా ఆరోగ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్‌తో కలిసి నిర్వహించిన ఎస్‌జే స్కోర్ (ఎస్‌జే స్కోర్ - స్వచ్ఛ జనగామ పారిశుద్ధ్య టాస్క్ ఫోర్స్) సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి నెల ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఆధారాలతో కూడిన 100 మార్కుల విధానంలో సమగ్ర మూల్యాంకనం చేపడతామని తెలిపారు.ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతి ఇంటి నుంచి తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలను నాలుగు వర్గాలుగా వేరు చేసి సేకరించడం తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, చెత్తను కాల్చడం లేదా పూడ్చిపెట్టడం నిషేధిత చర్యలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మురుగు కాలువలు ఎప్పటికప్పుడు స్వేచ్ఛగా ప్రవహించేలా చూడాలని, నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని, తాగునీటికి ప్రతిరోజూ క్లోరినేషన్ నిర్వహించి సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓవర్‌హెడ్ ట్యాంకులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రజా మరుగుదొడ్లు, మార్కెట్లు, కాలనీల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్, డ్రై డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓలు గోపీరామ్, కిరణ్ ప్రకాష్, డీఆర్డీఓ భాస్కర్, పీడీ ఈజీఎస్ సూరి, డీపీఓ వెంకట్ రెడ్డి, జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీఈవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాత్రికేయులకు ఆవాజ్ కమిటీ ఘన సన్మానం




జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ ఉర్దూ వా ర్తా పత్రికల విలేకరులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎతెమాద్ స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ జహీరుద్దీన్ అజీమ్,మున్సిఫ్ స్టా ఫ్ రిపోర్టర్ మహమ్మద్ అబిద్ ఫైసల్, ర హ్నుమా ఏ దక్కన్ స్టాఫ్ రిపోర్టర్ డా క్టర్ రహీమ్ రమేష్ లను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సంద ర్భంగా జర్నలిస్టులు సమాజానికి అంది స్తున్న సేవలను కొనియాడుతూ, వారి కృషిని ప్రశంసించారు. కార్యక్రమం లో మహమ్మద్ అజారుద్దీన్, మహమ్మద్ ఫరీదుద్దీన్, మహమ్మద్ ఇమాదుద్దీన్, మ హమ్మద్ జానీ కాంట్రాక్టర్, మీర్ మొ హియుద్దీన్ బాబ్లు,మహమ్మద్ సయీద్ ,మహమ్మద్ తౌసీఫ్,మహమ్మద్ అబ్రార్ , మహమ్మద్ ముబీన్, మహమ్మద్ రఫీ ఖ్ తదితరులు పాల్గొన్నారు.

### నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

* **సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**




జనగామ, ప్రజాస్ఫూర్తి : ఢిల్లీ లో నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై న్యాయం కోరుతూ పార్లమెంట్ మార్చ్ నిర్వహించిన విద్యార్థులు, యువజనుల పై పోలీసులు లాఠీచార్జ్ చేయడం అమానుషమని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఖండించారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జోగు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు, యువతపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ వ్యవహారంలో న్యాయం కోసం సామాజిక ఉద్యమకారుడు సోనం వాంగ్‌చుక్ చేపట్టిన దీక్షకు మద్దతుగా విద్యార్థులు చేపట్టిన ఉద్యమాన్ని అణచివేయడం సరైన చర్య కాదన్నారు.ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్‌టీఏ ను రద్దు చేయడంతో పాటు, లాఠీచార్జ్ కు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, నాయకులు అజ్మీర సురేష్ నాయక్, పురాకుల శ్రీనివాస్, తేజావత్ ఓద్యా నాయక్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

* **ఎస్బిఐ రీజనల్ మేనేజర్ పిజియన్ శర్మ**




ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : భారతీయ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల మేరకు ఏర్పాటు చేసిన సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఆర్బీఓ పరిధిలోని సీఎఫ్ఎల్ ప్రతినిధులు, సీఎస్పీలతో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రీజినల్ మేనేజర్ పిజియన్ శర్మ మాట్లాడుతూ సీఎఫ్ఎల్‌లు, సీఎస్పీలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచిస్తూ , గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు బ్యాంకింగ్ సేవల వినియోగాన్ని మరింత విస్తరించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొత్తగూడెం లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, కొత్తగూడెం ఆర్బీఓ ఎఫ్ఐ మేనేజర్ భాను పద్మశ్రీ, పే పాయింట్ జిల్లా మేనేజర్ బాదావత్ కిషోర్, సి ఎఫ్ ఎల్, సి సి , నాగేందర్, పాటు వివిధ ప్రాంతాలకు చెందిన సీఎస్పీ, సిఎఫ్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ ఆహ్వానం

జనగామ, ప్రజాస్ఫూర్తి : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతు ల మీదుగా జరగనున్న కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవానికి బీజేపీ నాయకులు వివిధ కుల సంఘాల ప్రతి నిధులకు ఆహ్వాన పత్రాలను అందజే శారు.ఈ సందర్భంగా కుల సంఘాల అ ధ్యక్షులు ఆహ్వానాన్ని స్వాగతించారు. గత 75 ఏళ్లుగా ఈ ప్రాంతంలో రైల్వే స్టే షన్ లేకపోవడంతో భక్తులు, ప్రజలు అ నేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి న కొమురవెల్లి రైల్వే స్టేషన్ తో భక్తులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరు కునే అవకాశం కలుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితుడు శివరాజ్ యాదవ్, జిల్లా కన్వీనర్ పిట్టల సత్యం, పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్, పట్టణ జనరల్ సెక్రటరీ పెద్దోజు జగదీష్, తోకల హరీష్, డాక్టర్ శశిధర్, తదితరు లు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి,ప్రజాస్ఫూర్తి:నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో భువనగిరి నుండి టేకులసోమారం వయా నమాత్‌పల్లి వరకు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జెండా ఊపి బస్సు ను ప్రారంభించారు. గత 25 సంవత్సరాలుగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నమాత్‌పల్లి గ్రామ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ బస్సు సర్వీసు ఏర్పాటు కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా




శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా టేకుల సోమారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వయంగా ఆర్టీసీ బస్సును నడిపి ప్రారంభోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం భువనగిరి నుండి టేకులసోమారం వరకు బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో మమేకమయ్యారు.ఈ నూతన బస్సు సర్వీసు ద్వారా మార్గమధ్యంలోని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు , ప్రయాణికులకు సౌకర్యవంతమైన, సకాలంలో రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ, మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ డిపో మేనేజర్ సురేష్, ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, ఉపాధ్యాయులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి

* **జయశంకర్ భూపాలపల్లి జిల్లా**



ప్రజా స్ఫూర్తి : విద్యార్థినులు వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా షీటీం ఎస్సై ఫజల్ ఖాన్ సూచించారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మంగళవారం కాటారం మండలంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థినులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళలపై వేధింపులు, స్ట్రీట్ హరాస్మెంట్, వ్యక్తిగత భద్రత, సామాజిక మాధ్యమాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత వివరాలను వెల్లడించవద్దని సూచించారు. ఫిర్యాదుల కోసం 8712658162 నంబర్‌ను సంప్రదించవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని, సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వివరించారు.

## ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి: ఓం విహార్ కాలనీలో ఎంఆర్ఓ వెంకట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్ కేంద్రాలను డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్ప్‌డెస్క్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి ఓటరుకు తమ వివరాల నమోదు, ఎన్యూమరేషన్ ఫారమ్‌ల నింపడం, సమర్పణపై అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా ఫారమ్‌లను సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బాల్‌రెడ్డి, బీర్ల శంకర్, రాకేష్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, బోల్గురి నాగరాజు, కాటపాక కుమార్, శ్రీనివాస్ , బుచ్చిరెడ్డి, పాండురంగారెడ్డి, ఆర్ఐ రాకేష్, అధికారులు, బీఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి.. సంరక్షించాలి

- **శ్రీ చైతన్య పాఠశాలలో హరితోదయం విజయవంతం**
- **శ్రీ చైతన్య స్కూల్స్ దిల్ సుఖ్ నగర్ జోన్ ఏజీఎం ఎం వెంకట్ రెడ్డి**




చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి.. సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని శ్రీ చైతన్య స్కూల్స్ దిల్ సుఖ్ నగర్ జోన్ ఏజీఎం ఎం వెంకట్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం శ్రీ చైతన్య స్కూల్ లో బ్రాంచ్‌లో విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో హరితోదయం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రతి విద్యార్థి బాధ్యత వహించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ చైతన్య స్కూల్స్ దిల్ సుఖ్ నగర్ జోన్ ఏజీఎం ఎం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మొక్కలు నాటడాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. మొక్కలను సంరక్షించడం ద్వారా పచ్చని భవిష్యత్తుకు బాటలు వేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్వేతా బాన్స్, డీన్ దుర్గా ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గోపిచంద్, ప్రైమరీ ఇన్‌చార్జ్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



ప్రజాస్ఫూర్తి , జన్నారం : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే 84వ జన్మదిన వేడుకలను జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర నందు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మేకల మాణిక్యం, సోహెల్ షా, దాసరి గణేష్, బాదావత్ సుధాకర్ నాయక్, రేగుంట ప్రదీప్, గుగ్లావత్ రవి నాయక్, దాముఖ కరుణాకర్, మామిడిపల్లి ఇందయ్య, షహీన్ ఫాతిమా, దుమల్ల ప్రవీణ్, షాకీర్ అలీ, వేముల నాగేష్, కామెరా శివాజీ, ఈర్నాల గంగన్న, ఏజాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితోనే వర్షాభావానికి చెక్

* **పాటలతో రైతులకు అవగాహన**



జనగామ/లింగాల ఘణపురం : జిల్లా లో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు పంటల వైవిధ్యీకరణను అవలంబించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలం లోని కుందారం గ్రామంలో సాంస్కృతిక సారథి కళా బృందం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా పంట మార్పిడి సాగు, తక్కువ నీటితో సాగయ్యే ఆకుకూరలు , కాయగూరలు, ఉద్యాన పంటల సాగు పై రైతులకు పాటలు, జానపద గేయాలు,సందేశాత్మక ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు.వర్షాభావ పరిస్థితుల్లో స్థానిక వాతావరణానికి అనుగుణమైన ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు పద్ధతులు అవలంబించడం, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకోవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయిస్తాం

* **ఎమ్మెల్సీ కోటిరెడ్డి**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : ఏ విద్యార్థి, ప్రయివేటు యాజమాన్యాలు బాధపడాల్సిన అవసరం లేదని మరో రెండేళ్ల లో కాంగ్రెస్ మెడలు వంచి పెండింగ్ బకాయిలు వచ్చేలా ఒత్తిడి చేస్తామని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియాంబర్స్మెంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని లైన్స్ క్లబ్ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను కాపాడటమే లక్ష్యంగా జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నేతలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ 10 ఏళ్లు అధికారానికి దూరమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ అధికారం పోతుందేమో అన్న భయంతో నోటికొచ్చిన హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. వచ్చిన మొదటి రోజు నుండే సంపాదనే లక్ష్యంగా తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు చెరుకు సుధాకర్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ సైది రెడ్డి, బీసీ సంఘం నేతలు, ప్రజా సంఘాలు మిరియాల యాదగిరి, దుడుకు లక్ష్మి నారాయణ, జనార్ధన్ గౌడ్, కోడూరి లక్ష్మి నారాయణ, రఫీ, పాలడుగుల నాగార్జున, రాకేష్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ ఏఐ ఎస్ ఎఫ్ టీడీఎస్యు జిల్లాల కార్యదర్శిలు ప్రయివేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మారం నాగేందర్, హనుమంతు యాదవ్, జూనియర్ కళాశాలల సంఘం మల్లారెడ్డి, రాజేందర్ రెడ్డి, రాపోలు శ్రీజ, విద్యార్థి సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దు..

* **భవిష్యత్ అంధాకారం చేసుకోవద్దు:**
* **చౌటుప్పల్ యాంటీ డ్రగ్స్ అవగాహన**
* **యాదాద్రి భువనగిరి అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: యువత మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దు.. బంగారం లాంటి భవిష్యతును అంధాకారం చేసుకోవద్దని యాదాద్రి భువనగిరి అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారంలోని వివిఆర్ గార్డెన్స్ లో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణ, డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు విద్యకు దూరమై, కుటుంబ జీవితం నాశనం కావడంతో పాటు, సమాజంలో చెడు వ్యక్తిగా నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై తీవ్ర దుష్పరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు. మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మాదకద్రవ్యాల యోగం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ప్రతి గ్రామంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇలాంటి డ్రగ్స్ కమిటీని వేసిందన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని సూచించారు. అంతకుముందు కళాకారులు తమ పాటలతో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ చైతన్యం కల్పించారు. డ్రగ్స్‌కు నో చెప్పండి.. ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తుకు యెస్ చెప్పండి అని, డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్, కౌన్సిలర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేద కుటుంబాలను ఆదుకునేదే కాంగ్రెస్ ప్రభుత్వం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి; ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మూలమధుకర్ రెడ్డి, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జూలకంటి సీతారాం రెడ్డి సహకారంతో మంగళవారం మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండలం,కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామం కిష్టాపురం గ్రామానికి చెందిన ఇరప కరుణాకర్ సుజన కి 15000, వేల రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కును అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాచనపల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు పర్షిక రాజు మాట్లాడుతూ ఆర్థిక పరమైన ఇబ్బందులతో గురవుతున్న ప్రతి పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బానోత్ రాంబాబు, ఇరుప పొటయ్య ఇరుప మహేష్, ఇరుప నాగేంద్రబాబు, కల్తీ కార్తీక్, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మూడో కన్ను.. సీసీ కెమెరా

- **ఆరెగూడెంలో సిసి కెమెరాలు ప్రారంభం**
- **యాదాద్రి భువనగిరి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: సీసీ కెమెరాలు 24గంటలు మూడో నేత్రంలా పనిచేస్తాయని యాదాద్రి భువనగిరి అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ అన్నారు. చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో వివిఆర్ ఆర్గానిక్ యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు చోటు చేసుకోవన్నారు. గ్రామ ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, నిర్భయంగా ఉండవచ్చన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వివిఆర్ ఆర్గానిక్ యజమాన్యాన్ని, సర్పంచ్ ఎన్నపల్లి ధనలక్ష్మి వెంకట్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మథ కుమార్, గ్రామ సర్పంచ్ ఎన్నపల్లి ధనలక్ష్మి వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ నిర్మల సూర్యనారాయణ, పాలకవర్గం, చౌటుప్పల్ ఎస్ఐ నర్సిరెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నూతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సు



ప్రజాస్ఫూర్తి ,జన్నారం : ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులను సీఓఈ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ములుగు, సిద్దిపేట జిల్లా కి క్షేత్ర సందర్శన కోసం మంగళవారం రోజున తీసుకెళ్లారు. ఇందులో భాగంగా ఎల్నినో ప్రభావం పై రైతులకు అవగాహన కల్పించారు. కొత్త టెక్నాలజీతో వ్యవసాయం చేసే పద్ధతులను రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు సహజ, తిరుపతి, హెచ్ ఇ ఓ రాణి, కుమార్, శ్వేత, అరుణ్, అర్చన, కళ్యాణి, జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట్ , హాజీపూర్,మండలాల రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 23 వ తేదీ న టేకు కలపలాట్ల బహిరంగ వేలం పాట



ప్రజాస్ఫూర్తి , జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ప్రభుత్వ కలప డిపోలో ఈనెల 23వ తేదీన గురువారం రోజున టేకు కలప లాట్ల బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు అటవీశాఖ అధికారి రామ్మోహన్ మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ ఈ బహిరంగ వేలంలో 204 కలప లాట్లు/ 55.461 గణ మీటర్లు టేకు కలప అందుబాటులో ఉన్నాయని, అందులో సుమారు 150 టేకు కలప లాట్లు కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ మంచిర్యాల శాంతారాం ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రారంభ ధర కన్న 20% తగ్గింపుతో టేకు కలప లాట్ల బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కావున కలప అవసరం ఉన్న పరిశ్రమలు గృహ నిర్మాణ అవసరాలకు, ఇతరత్రా పనులకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు స్థానిక అటవీశాఖ కార్యాలయంలో సంప్రదించగలరని ఆయన తెలిపారు.

# జల సంరక్షణ కు ప్రాధాన్యత ఇవ్వాలి




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వి.బి. రామ్‌జీ, స్వచ్ఛ భారత్, జలసిరి, ఎల్‌నినో, వ్యవసాయ సంబంధిత అంశాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెబ్ఎక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యక్తిగత మరుగుదొడ్లు, జల సంరక్షణ, తాగునీరు, ఉపాధి హామీ పనులపై అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సమర్పించి, మరుగుదొడ్డి లేని అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి మంజూరు చేయాలని, ఇందిరమ్మ మరియు నాన్ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన ప్రతిపాదనలను విడివిడిగా సమర్పించాలని ఆదేశించారు. మంజూరైన మరుగుదొడ్లకు సంబంధించిన ఫొటోలను స్వచ్ఛ భారత్ మిషన్ యాప్‌లో అప్‌లోడ్ చేసి నిధులు పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జలసిరి, తాగునీరు, జల సంరక్షణ పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఇంకుడు గుంతలు, బోరుబావుల పునరుద్ధరణ, ఇంటి పైకప్పుల వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు, వ్యవసాయ కుంటలు వంటి పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఉద్యానవన, ఆయిల్‌పామ్ రైతులను ప్రోత్సహించి వ్యవసాయ కుంటలు, బోరుబావుల పునరుద్ధరణ పనులను పెంచాలని సూచించారు. అన్ని పథకాలలో సమాచారం ఖచ్చితత్వం, సకాలంలో ప్రతిపాదనల సమర్పణ, చెల్లింపుల పూర్తి, క్షేత్రస్థాయి ధృవీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, లక్ష్యాలు పూర్తయ్యే వరకు ప్రతిరోజూ పర్యవేక్షణ మరియు క్లస్టర్ వారీగా సమీక్షలు కొనసాగుతాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ పీడీ సన్యాసయ్య, జడ్పీ సీఈఓ శిరీష, డీపీఓ యాదగిరి, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చిరకాల కల నెరవేర్చాం

*** ధర్మారెడ్డిపల్లి కాలువలో సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు కుంభం, వేముల**



వలిగొండ,ప్రజాస్ఫూర్తి : భువనగిరి నియోజకవర్గ రైతాంగం చిరకాలంగా ఎదురుచూస్తున్న శుభ ఘడియ ఆవిష్కృతమైందని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యేవేముల వీరేశం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారువలిగొండ మండలంలోని సంగెంధర్మారెడ్డిపల్లి కాలువలో మంగళవారం ఇరువురుకలిసి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి నీటిని విడుదల చేసిన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు రూ.125 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మారెడ్డిపల్లి కాలువ నిర్మాణ పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే నిధులను మంజూరు చేయించుకుని ఇప్పటివరకుసగానికి పైగా పూర్తి చేసి, రైతులకు సాగునీటిని అందించే స్థాయికి తీసుకురావడం జరిగిందని తెలిపారు.. ప్రభుత్వ విప్ & నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటిఅనంతరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్‌రాజు వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిసె రవి నాయకులు బత్తిని లింగయ్య గుండు గంగాపురం సతీష్ గౌడ్ చిట్టెడి జనార్దన్ రెడ్డిదానయ్య గౌడ్ పలుసం సతీష్‌గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగారెడ్డి నాయకులు బద్దం సంజీవరెడ్డి బాతరాజు బాల నరసింహ బత్తిని నగేష్ కొండూరు సాయి శనిగారపు పాండు వివిధగ్రామాల ప్రజాప్రతినిధులు, , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు

*** వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమీషనర్ నవీన్ కుమార్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల డోర్నకల్ మండలంలోని తెల్లబండ తండా, గ్రామంలో మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, డిటిఎఫ్ మహబూబాబాద్,వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ టీంలు సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది.దాడుల్లో (10) మంది ముద్దాయిలపై కేసు నమోదు చేసి, (48) లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని (1200) చక్కెర పానకం ధ్వంసం చేయడం జరిగింది. గతంలో రెండుసార్లు సారాయి అమ్ముతూ పట్టుబడి మరలా సారాయి తయారు చేస్తూ పట్టుబడినటువంటి జరుపుల బావు సింగ్ ను అరెస్టు చేసి మహబూబాబాద్ జే ఎఫ్ సి ఎం జడ్జి ముందు ప్రవేశపెట్టగా అతనికి 14 రోజుల రిమాండ్ విధించడం జరిగింది. ముద్దాయిలు జరుపుల బావు సింగ్.బానోతు వీరమ్మ. సపావత్ సురేష్.గుగులోతు దేవ్ జి బోడ బుజ్జి. గుగులోతు రాములు.గుగులోతు బాలజాటోతు సత్యవతి.బానోతు ఉపేందర్.బోడ తులసి.ఇట్టి దాడులలో ఎక్సైజ్ సీఐలు చిరంజీవి,నాగయ్య, నాగేశ్వరరావు , నీరజ, చంద్రశేఖర్, ఎక్సైజ్ ఎస్సై లు కిరీటి, మౌనిక, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, బుచ్చయ్య కానిస్టేబుల్ లు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు,సంపూర్ణ , గోపి, బలరాం, రియాజ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్ తో రివ్యూ

*** రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : ఎల్‌నీనో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉంది.మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వర్షాభావ పరిస్థితులపై సమగ్రంగా చర్చించారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.ఆయా జిల్లాల్లో వ్యవసాయం, తాగునీటి లభ్యత, భూగర్భ జలాలు, వర్షాభావ పరిస్థితులు తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు నివేదికలు సిద్ధం చేసి ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి వర్గానికి అందజేస్తారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను ప్రత్యేక అధికారిగా నియమించారు.వర్షాభావ పరిస్థితుల నుంచి జిల్లాలను ఎలా గట్టెక్కించాలి, రైతులకు ఎలాంటి భరోసా కల్పించాలి, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది.వర్షాభావ పరిస్థితులపై సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి, రాష్ట్రానికి అందాల్సిన సహాయం, కేంద్రం నుంచి పొందాల్సిన మద్దతుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్, స్నేహ శబరిష్, అధికారులు పాల్గొన్నారు.

# కైండ్ నెస్ వాల్ ప్రారంభం




ప్రజాస్ఫూర్తి , నల్లగొండ : నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఎదు రుగా ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్ ప్రాంగణంలో "నవయువ ఫౌండేషన్" ఆధ్వర్యంలో కైండ్ నెస్ వాల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమాజంలో సేవాభావాన్ని పెం పొందించడం, అవసరమైన వారికి ఉపయోగపడే వస్తువులను అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు ఎస్పీ జి. రమేష్, డీఎస్పీ కె. శివరాం రెడ్డి, పెట్రోల్ బంక్ ఇన్‌చార్జి బి. సంతోష్ (ఆర్ఐ), కె. నాగరాజు (ఆర్ఎస్ఐ), విజయ నల్గొండ (ఆర్ఎస్ఐ) హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ జి. రమేష్ మాట్లాడుతూ "సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఉపయోగించకుండా ఉన్న పాత బట్టలు, బొమ్మలు, పుస్తకాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు వంటి వస్తువులను పారేయకుండా అవసరమైన వారికి అందించే గొప్ప ఆలోచనతో నవయువ ఫౌండేషన్ చేపట్టిన కైండ్ నెస్ వాల్ ప్రారంభించడం అభినందనీయం అన్నారు. అనంతరం అదనపు ఎస్పీ జి. రమేష్, డీఎస్పీ కె. శివరాం రెడ్డి చేతుల మీదుగా చిన్నారులకు పాత బొమ్మలను పంపిణీ చేశారు.నవయువ ఫౌండేషన్‌ను స్థాపించిన కె. విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షుడు, ఎం. హరీష్ వైస్ ప్రెసిడెంట్, వి. మనీష్ కుమార్ రెడ్డి పీఆర్ ఎం. గోపీనాథ్ రెడ్డి,కార్యదర్శి పి. లక్ష్మీ ప్రసన్న జాయింట్ సెక్రటరీ , సంధ్య జాయింట్ సెక్రటరీ, కె. సంధ్య, బి. చందు , అమూల్య, వంశీ, హరినాథ్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు వద్దు ఆత్మస్థైరంతో జీవించాలి




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : జీవితం జీవించడానికేనని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని, వైఫల్యాలను వెక్కిరించి అఘాయిత్యాల ఆలోచనను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన మనిషి పరిపూర్ణుడు అవుతాడని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్,ఐపిఎస్ పిలుపునిచ్చారు. ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే, అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. పోలీస్ శాఖ వారి సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో పోలీసు వారికోసం,ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆత్మహత్యల నివారణ సదస్సు కార్యక్రమాల సంబంధిత పోస్టరు, కరపత్రాలను ఆవిష్కరించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ పాల్గొన్నారు.

# వైటీపీఎస్‌లోని సీహెచ్‌పీ, ఏహెచ్‌పీ టెండర్ల ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్




జయశంకర్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్ఫూర్తి): వైటీపీఎస్‌లోని సీహెచ్‌పీ, ఏహెచ్‌పీ విభాగాల టెండర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ) టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం మంగళవారం 25వ రోజుకు చేరుకుంది. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా విద్యుత్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు.కేటీపీపీ ప్రధాన గేటు ఎదుట సెంట్రల్ జేఏసీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొని వైటీపీఎస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టెండర్ల ప్రక్రియను నిలిపివేసే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.విద్యుత్ ఉద్యోగుల ప్రయోజనాలను, ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని జేఏసీ చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలకు ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యుత్ ఉద్యోగ సంఘాలు, యూనియన్ల నాయకులు, ప్రతినిధులు, సభ్యులు పాల్గొని ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడు
# కాంతయ్య మృతి

*** నివాళ్ళు అర్పించిన రాయల, పువ్వాళ్ళ**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారుపల్లి కాంతయ్య మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ హాఫీజుద్దీన్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థివదేహం వద్ద పూలగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.కాంతయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన మృతి పట్ల సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. కాంతయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు.కాంతయ్య పెద్ద కుమారుడు శ్రీనివాస్ ఇటీవలే ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా,ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి రమేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోటు లెనిన్, పి. అంజయ్య, బెల్లంకొండ కిరణ్, భూపాల్ రెడ్డి, చంద్రయ్య, విజయ్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

*** జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ : క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు వారానికి రెండుసార్లు తప్పనిసరిగా పర్యటించి హాస్టళ్లు, గ్రామపంచాయతీలు, పీహెచ్‌సీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, వ్యవసాయ కేంద్రాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలను వారానికి రెండుసార్లు సందర్శించి నివేదికలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు సమర్పించాలని ఆదేశించారు. 7 రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని, రికార్డులు సక్రమంగా లేకపోతే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు.జిల్లా స్థాయిలోనే కాకుండా క్షేత్రస్థాయిలో కూడా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని, ఆహారం , తాగునీటి నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్లలో కిచెన్ గార్డెన్లను ప్రోత్సహించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను పేద విద్యార్థులకు వెంటనే భర్తీ చేసి వారికి విద్యావకాశాలు కల్పించాలని చెప్పారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, మిషన్ భగీరథ ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రజా ఉద్యమాలకు ముందుకు రావాలి

**: జిల్లా కార్యదర్శి బందు సాయిలు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజాస్ఫూర్తి : ఢిల్లీలో విద్యార్థులు, యువత చేపట్టిన ఆందోళనపై పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువతకు మద్దతుగా ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ.. నీట్ వంటి పరీక్షల వ్యవహారంలో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. పరీక్షల అవకతవకలపై న్యాయ విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం వాంగ్‌చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను కేంద్ర ప్రభుత్వం భగ్నం చేయడం దారుణమన్నారు. విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసుల దాడిని నిరసిస్తూ జిల్లా ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, యువజనులు, సకల జనులు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని బందు సాయిలు విజ్ఞప్తి చేశారు.

# రైతుల అభీష్టానికి అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

* **అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొంగులేటి**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , ప్రజాస్ఫూర్తి : ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ ఐడీఓసీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్‌నినో అత్యవసర ప్రణాళికపై ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారి దేవసేన, కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలు, రైతులకు ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖలను ఆదేశించారు. తాగునీటి ఎద్దడి నివారణ, రైతులకు అవసరమైన సహాయం, ఉపాధి హామీ ద్వారా గ్రామీణ కుటుంబాలకు నిరంతర ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

**బొట్టు బొట్టును ఒడిసిపట్టాలి**

ఎల్‌నినో ప్రభావం ఏడాది పొడవునా ఉండే అవకాశం ఉన్నందున నీటి కొరత నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారి దేవసేన సూచించారు. కురిసే ప్రతి చినుకును ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎల్‌నినో ప్రభావాలపై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



వికారాబాద్, ప్రజాస్ఫూర్తి : అనంతగిరిపల్లి గ్రామకంఠం ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం, సీపీఎం, రైతు సంఘం నాయకుల డిమాండ్ చేశారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి 20వ వార్డు, 10వ వార్డు మధ్యలో ఉన్న గ్రామకంఠం ప్రభుత్వ భూమి (104 సర్వే నెంబర్ పక్కన).కొంతమంది అధికార పార్టీ నాయకులు గ్రామ కంఠం భూమి కంటే భూమిని కబ్జా చేసి, ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారు.ఇప్పటికీ అనేకసార్లు జిల్లా కలెక్టర్లకు, ఆర్డీవోకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చర్యలు తీసుకోకపోతే వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ క్యాంప్ కార్యాలయం ముందు ఆందోళన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, వంగూరి అనంతయ్య, రండ సర్పిల్లు, పెద్ద రాములు, పర□టి బుచ్చయ్య, రండ రాజు, ఉంగూరి రాములు, రండ చంద్రయ్య, కృష్ణ, నరసింహులు, ఆర్. శ్రీనివాస్, నరేష్, సాయన్న, బాలు, చరణ్, నాగరాజు, శేఖర్, బి. శ్రీనివాస్, సీపీఎం, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాబుక్యాంపు హై స్కూల్ కు మౌలిక వసతులు కల్పించాలి

* **విద్యానగర్ పీహెచ్ సికీ ప్రహారీ నిర్మించాలి**
* **సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బాబుక్యాంపు ప్రభుత్వ పాఠశాల , విద్యానగర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఉన్న సమస్యలను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ పాఠశాలలో రెండు వందల మంది విద్యార్థులు ఉంటే విద్యార్థుల సంఖ్య అనుగుణంగా టాయిలెట్స్ లేవని , ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తే పేద విద్యార్థులకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అనంతరం విద్యానగర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడంతో జంతువులకు అడ్డాగా మారిందని వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రహరీ గోడ నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడల నరసింహారావు ,ఎం ఎస్ ప్రకాష్ ,సతీష్ ,బాలకృష్ణ , మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

* **గణిత శిక్షణ కోర్సు ఇంచార్జి అప్పారావు**




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : పర్యావరణ పరిరక్షణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని డిస్టిక్ సైన్స్ అధికారి,గణిత శిక్షణ కోర్సు ఇంచార్జి అప్పారావు అన్నారు. మహబూబాబాద్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మూడు రోజుల గణిత వృత్యంతర శిక్షణలో శిక్షణ ఇస్తున్న రిసోర్స్ పర్సన్స్ రాయిపెల్లి యాకయ్య ఉపాధ్యాయ మిత్రులను ప్లాస్టిక్ ప్లేట్లలో భోజనం చేయకుండా భోజనం చేసి పర్యావరణ పరిరక్షణకు సహాయ పడదామని కోరగా జిల్లాలోని వివిధ పాఠశాల గణిత ఉపాధ్యాయులు స్పందించి వారు ఇంటి నుండే స్టీలు ప్లేట్లు తెచ్చుకొని భోజనం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా అప్పారావు జిల్లా రిసోర్స్ పర్సన్ యాకయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ ప్లాస్టిక్ భూమిలో కలుసుకోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్ వాడటానికి దూరంగా ఉంటూ మిగతా వాళ్ళని కూడా దూరంగా ఉండే విధంగా ప్రయత్నం చేయాలని రిక్వెస్ట్ చేయగానే ఇంటి దగ్గర నుంచి ప్లేట్లు తెచ్చుకొని భోజనం చేస్తున్న ఉపాధ్యాయులందరికీ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు వేద ప్రకాష్ సుమన్ జుమ్మిలాల్ ఉపాధ్యాయులు మాధవచారి,చంద్రశేఖర్, లింగమూర్తి,శ్రీనివాసులు,లింగరాజు,శ్రీనివాస్ రెడ్డి, రామనాధం, కిషన్ , భీముడు, కృష్ణారెడ్డి, అంజయ్య, శ్రీను, వెంకటేశ్వర్లు, కల్యాణి, మంజుల, శ్రావణి,షెహనాభేగం,సరోజన తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ జబ్బుకు
## యశోద హాస్పిటల్ లో సాంకేతిక పరిజ్ఞానంతో చికిత్స

* **యశోద హాస్పిటల్స్ డా. వినోద్ రెడ్డి రామన్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో విటరాలజిస్ట్**




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రుల గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ విభాగం జీర్ణవ్యవస్థ, కాలేయ వ్యాధుల చికిత్సలో నూతన ప్రమాణాలు యశోద ఆసుపత్రుల గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ బృందం పేదలకి అతి తక్కువ ధరలో చికిత్స అందుబాటులో ఉన్నదని వారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ రెడ్డి రామన్ మాట్లాడుతూ జీర్ణవ్యవస్థ, కాలేయం, ప్యాంక్రియాస్, పిత్తనాళాలకు సంబంధించిన వ్యాధుల నిర్ధారణ, చికిత్సలో అత్యాధునిక సేవలను అందిస్తోంది. ఎండోస్కోపిక్ ఆల్ట్రాసౌండ్ వంటి సాంకేతికతలతో పాటు థర్డ్‌స్పేస్ ఎండోస్కోపీలో కూడా విశేష నైపుణ్యాన్ని కలిగి ఉంది.ఆధునిక ఎండోస్కోపిక్ సబ్‌మ్యూకోసల్ డిసెక్షన్ ప్రారంభ దశలో గుర్తించిన జీర్ణాశయ క్యాన్సర్లు,ప్రీక్యాన్సర్ గడ్డలను శస్త్రచికిత్స (ఆపరేషన్) అవసరం లేకుండా తొలగించే పెరోరల్ ఎండోస్కోపిక్ మయోటమీ అకలేసియా వంటి మింగుడుకు సంబంధించిన వ్యాధులకు చికిత్స (యాంటీరిఫ్లక్స్ మ్యూకోసెక్టమీ): చికిత్సకు ఉపయోగపడే విధానం. క్యాప్సూల్ ఎండోస్కోపీ: సాధారణ ఎండోస్కోపీతో చేరుకోలేని చిన్న పేగు వ్యాధుల నిర్ధారణ కోసం.బెలూన్ ఎంటరోస్కోపీ: చిన్న పేగులో రక్తస్రావం, పాలిప్స్,ఇతర సంక్లిష్ట వ్యాధుల నిర్ధారణ, చికిత్స కోసం.కాలేయం క్లిష్టమైన సమస్యలకు వైద్యం:ప్లాస్మా ఎక్స్ఛేంజ్ , లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్: కాలేయ వైఫల్యం వంటి ప్రాణాపాయ పరిస్థితుల నిర్వహణలో ప్రాణరక్షక చికిత్సలు. (ఫీకల్ మైక్రోబయోటా ట్రాన్స్‌ప్లాంటేషన్): పునరావృతమయ్యే, మందులకు లొంగని క్లోస్ట్రిడియోయిడ్స్ డిఫిసిల్,ఇన్ఫెక్షన్ చికిత్స కోసం.

* **ఇతర సాధారణ, తీవ్రమైన సమస్యలు:**

ఫ్యాటీ లివర్, సిర్రోసిస్, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్, జీర్ణాశయ రక్తస్రావం, ప్యాంక్రియాటిక్ మరియు బిలియరీ వ్యాధుల నిర్వహణలో ఈ బృందం ప్రత్యేక అనుభవం కలిగి ఉంది. అత్యాధునిక సాంకేతికత, నిపుణులైన వైద్యులు, బహుళ విభాగాల సమన్వయం, రోగి కేంద్రీకృత సేవలతో యశోద గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ విభాగం ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తోంది. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ డాక్టర్స్ పాల్గొన్నారు.

# పోచారం అభయారణ్యంలో క్యాంప్ ఫైర్

* **కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: సోమవారం రాత్రి పోచారం అభయారణ్యంలో క్యాంప్ ఫైర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆదేశాల మేరకు,మంత్రి జూపల్లి కృష్ణారావు. సూచనలు సలహాలు,తెలంగాణ టూరిజం (పర్యాటక మరియు సాంస్కృతిక) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎ. వాణీ ప్రసాద్, ప్రత్యేక చొరవ , మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు , మైనంపల్లి రోహిత్ రావు ,ప్రత్యేక దృష్టితో ప్రజా ప్రతినిధులు సహకరించిన తీరు మరువలేనిదని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. గత ఐదు రోజులుగా జిల్లాలోని అనేక ప్రాంతాలను జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్స్ శవంతి గుప్తా, భువన్ ల బృందం ఖిలాకోట, బారాకమాన్,మెట్ల బాయి,ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయం, టేక్మాల్ తుంబరేశ్వరాలయం, వెల్దుర్తి కళాతోరణం,నరసాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ , పెద్ద శంకరంపేట పాపన్నపేట వెంకట్రావుపేట చెన్నంపేట గ్రామాలలో కోటలు, చిన్న శంకరంపేట లో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ముత్యాల కు రంధ్రాలు పెట్టే వాటిని,పర్యాటక ప్రదేశాల సందర్శన ముగింపు దశకు చేరుకున్నట్లు తెలిపారు. డీఎఫ్ఓ జోజి, జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్ గంగాల, హవేలీ ఘనపూర్ తాహసిల్దార్ సింధు రేణుక , ఈడియం సందీప్, అధికారులు పాల్గొని ప్రకృతి అందాలను ఆస్వాదించారు. క్యాంప్ ఫైర్ చుట్టూ సమావేశమైన అధికారులు జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి, పోచారం అభయారణ్యాన్ని మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలపై పరస్పరం చర్చించారు.ప్రకృతి ఒడిలో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆహ్లాదాన్ని పంచడంతో పాటు పరస్పర సమన్వయాన్ని పెంపొందించేందుకు దోహదపడిందని అధికారులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోచారం అభయారణ్యంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి అడవుల పరిశుభ్రతను కాపాడాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు, అటవీ శాఖ అధికారులు,పర్యాటక శాఖ అధికారులు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలి

* **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా : ఖమ్మం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి జాతీయ రహదారులపై రోడ్డు భద్రతా ప్రమాణాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర రవాణ శాఖ కమీషనర్ ఇల్లంబర్తి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో జాతీయ రహదారులపై రోడ్డు భద్రత చర్యలు, ప్రమాదాల నివారణ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల అమలు, అనుసరణ (కంప్లయన్స్) నివేదికల సమర్పణ, ప్రమాదాల తగ్గింపునకు తీసుకోవాల్సిన చర్యలు, జాతీయ రహదారుల వెంట ఉన్న ఆసుపత్రుల మ్యాపింగ్, ఆక్రమణల తొలగింపు, అత్యవసర స్పందన వ్యవస్థ, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుండి సిపి సునీల్ దత్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను ఇప్పటికే గుర్తించినవి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, క్రిటికల్ జంక్షన్లలో అవసరమైన రోడ్డు భద్రతా పనులను తక్షణమే చేపట్టాలని సూచించారు. ఇకపై ప్రతి నెల మూడవ శుక్రవారం జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని తప్పని సరిగా నిర్వహించి రోడ్డు భద్రత చర్యల పురోగతిని సమీక్షించాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ ఎస్ఇ యుగంధర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామారావు, నేషనల్ హైవే పిడి దివ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య – వైద్యం వ్యవసాయానికి గిట్టుబాటు ధర కోసం రేపు జరగబోవు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

* **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంగాపురం మహేందర్**




ప్రజాస్ఫూర్తి, సూర్యపేట : ప్రజల ప్రాథమిక హక్కులైన , విద్య వైద్యం రంగాలను బలోపేతం చేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రేపు జరగబోయే జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంగాపురం మహేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఎం ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది సమావేశంలో మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది, మందుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రన్నారు . ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయుల ఖాళీలు, మౌలిక సదుపాయాల లేమి వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోంది. మరోవైపు రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు లేక, పెరిగిన సాగు ఖర్చులతో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకొని ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి అన్ని ఆసుపత్రుల్లో అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య సాగ సాంబరాజు, యండి. జమాల్ కడారి పెద్ద అంజయ్య శాడా వెంకటయ్య, యండి. పాషా తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఐదు రోజుల్లో జిల్లాలో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలి



ప్రజాస్ఫూర్తి, ఖమ్మంజిల్లా : ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ, ఫిర్యాదుల పరిష్కారం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరిస్తూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 80 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 65 శాతం డిజిటలైజేషన్ జరిగిందని తెలిపారు. జిల్లాలో శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన, మరణించిన ఓటర్ల సంఖ్య సుమారు 55 వేలు (5 శాతం) ఉండగా, వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే జిల్లాలో సుమారు 85 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లేనని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. సోమవారం ఒక్కరోజే జిల్లాలో 20 వేల మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని, ఇదే వేగంతో పనులు కొనసాగిస్తే రానున్న ఐదు రోజుల్లో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్‌డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, ఇతర ఎన్నికల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# వర్షా భావాన్ని ఎదుర్కొనేందుకు ప్రత్యేక కార్యాచరణ

**: మంత్రి పొంగులేటి**

హనుమకొండ/జనగామ, ప్రజాస్ఫూర్తి : ఎల్‌నీనో ప్రభావంతో రాష్ట్రంలో సాధార ణం కంటే వర్షపాతం తగ్గే అవకాశం ఉ న్న నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హనుమ కొండ కలెక్టరేట్ లో మంత్రి పొన్నం ప్రభా కర్ తోకలిసి నిర్వహించిన సమీక్ష స మావేశంలో మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఉమ్మడి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించి వర్షాభావ పరిస్థితులను ని రంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు

* **ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐ ఏఎస్ అధికారి దేవసేనను ప్రత్యేక అధి కారిగా నియమించినట్లు వెల్లడించారు**

రైతులు వరి, పత్తికి బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా వ్యవసాయ అధి కారులు గ్రామస్థాయిలో విస్తృత అవగా హన కల్పించాలని ఆదేశించారు. దేవా దుల ప్రాజెక్టు మోటార్లు నిరంతరం పని చేసేలా చర్యలు తీసుకోవాలని, తాగునీ టి సరఫరాకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పరిస్థితిని ఎప్పటికప్పుడు స మీక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చే పడుతోందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో రాష్ట్ర రవా ణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, వర్షాభావ పరి స్థితులను దృష్టిలో ఉంచుకుని వరికి ప్ర త్యామ్నాయంగా తక్కువ నీరు అవసర మయ్యే పంటలను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యం గా లెమన్ గ్రాస్ వంటి ఆదాయాన్ని అం దించే పంటల సాగుపై రైతులకు అవగా హన కల్పించాలని సూచించారు. అలా గే పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీ సుకోవాలని, జిల్లాలో నీటి నిల్వలు, భూ గర్భ జలాల పరిస్థితిపై సమగ్ర నివేదిక లు సిద్ధం చేయాలని ఆదేశించారు. అధి కారులు, రైతులు, ప్రజాప్రతినిధులు స మన్వయంతో పనిచేస్తే వర్షాభావ పరిస్థి తులను సమర్థంగా అధిగమించవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

* **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: నర్సాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఎస్పీ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించి, వివిధ రికార్డులు, ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, కేసు డైరీలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్‌స్పాట్స్) గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని



ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగించకపోవడం వంటి కారణాలతో జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి గస్తీ, పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని, నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు (వీపీఓలు) తమ పరిధిలోని గ్రామాల్లో సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ మోసాలు, బ్యాంకింగ్ మోసాలు, ఫేక్ లింకుల ద్వారా జరిగే మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. దుకాణాలు, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా వ్యాపారులు, దుకాణ యజమానులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్తులను గుర్తించేందుకు, నేరాల దర్యాప్తులో కీలక ఆధారాలను సేకరించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారులు పోలీస్ శాఖకు సహకరించి సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు రంగాకృష్ణ, సందీప్ రెడ్డి, ఎస్ఐలు రంజిత్ రెడ్డి, జగన్మోహన్, కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గనుల ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించాలి

* **ప్రతి మొక్కను సంరక్షించి మహావృక్షంగా తీర్చిదిద్దాలి**
* **సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజా స్ఫూర్తి : గనుల ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు సింగరేణి సంస్థ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కొప్పుల వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం బొగ్గు నియంత్రణ సంస్థ (సీసీఓ), బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసీ3 ప్రాజెక్టులో నిర్వహించిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. అంతకుముందు కేటీకే ఓసీ3 వ్యూ పాయింట్ నుంచి ఉపరితల గనిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు, యంత్రాల పనితీరు, భద్రతా చర్యలను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గనిలో వర్షపు నీరు నిల్వకుండా సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థను నిర్వహించాలని,



స్లోప్‌ల స్థిరత్వాన్ని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి రాజీ పడరాదని స్పష్టం చేశారు. అనంతరం మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని వెంకటేశ్వర్లు అన్నారు. మొక్కల పెంపకం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి మహావృక్షంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. తదుపరి ప్రతిపాదిత తాడిచర్ల ఓసీ2 ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి స్థల పరిస్థితులు, ప్రాజెక్టు పురోగతికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామాన్ని సందర్శించి మౌలిక సదుపాయాలు, పునరావాస అంశాలపై అధికారులతో సమీక్షించారు. స్థానిక ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) రవికుమార్, ఏజీఎం (ఐఈడీ) జ్యోతి, కేటీకే ఓసీ2 పీవో శ్యామ్‌సుందర్, కేటీకే ఓసీ3 పీవో డి.రామస్వామి, డీజీఎం (ఎఫ్అండ్ఏ) పి.రాజేశ్వర్, ఏరియా ఇంజినీర్ పి.వి.సాంబశివరావు, ఏరియా సర్వే అధికారి శైలేంద్రకుమార్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ నూతన కమిటీ

* **అధ్యక్షులుగా రవికుమార్,**
* **కార్యదర్శిగా మహంకాళి రావు, కోశాధికారి గా కర్ణ శ్రీనివాస్ ఎన్నిక**
* **ప్రమాణం చేసిన 30 మంది బోర్డు అఫ్ డైరెక్టర్**
* **క్లబ్ సేవలను కొనియాడిన వక్తలు**

(ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్) : లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ నూతన కమిటీ అధ్యక్షులు గా రవి కుమార్ అనుముల శెట్టి పదవి బాధ్యతలు చేపట్టారు. లయన్స్ క్లబ్ ఆఫ సికింద్రాబాద్ నార్త్ 15 వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం జీడీమెట్ల లోని జెఐఏ హాల్ లో జరిగింది. నూతన కమిటీ చే 320 బి ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అవంతి రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి జిఏటి ఏరియా లీడర్ ఆవుల గోపాలరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 320బి డిస్ట్రిక్ట్ లో సికింద్రాబాద్ నార్త్ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మల్లా రెడ్డి అస్పత్రి వద్ద నిరంతరాయంగా ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందించడం గొప్ప విషయం అన్నారు. సేవా కార్యక్రమాలు చేపట్టడం లో క్లబ్ లోని ప్రతి సభ్యుడు ముందుంటారని కొనియాడారు. నూతన కమిటీ కార్యదర్శి గా మహంకాళి రావు, కోశాధికారి గా కర్ణ శ్రీనివాస్ లతో పాటు 30 మంది బోర్డు అఫ్ డైరెక్టర్ లు బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రత్యేక వ్యక్త గా మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మామిడాల శ్రీనివాస్, 320 బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, లయన్స్ క్లబ్ ముఖ్యులు రాజేంద్ర ప్రసాద్, దీపక్ బట్టాచార్య, విజయ్ కుమార్ శెట్టి, వినోద్ జాదవ్, ఫ్రాన్సస్ తదితరులు పాల్గొన్నారు.

















సినిమా

# షూటింగ్‌లో బాలకృష్ణకు గాయం



ఎన్‌బీకే 111 షూటింగ్‌లో హీరో బాలకృష్ణ గాయపడ్డారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ట్విట్టర్ ద్వారా దర్శకుడు గోపీచంద్ మలినేని అప్‌డేట్ ఇచ్చారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఎన్‌బీకే 111 షూటింగ్ ప్రస్తుతం కాకినాడ పోర్ట్ ఏరియాలో జరుగుతోంది. హీరో బాలకృష్ణతో పాటు విలన్‌గా నటిస్తోన్న మంచు మనోజ్‌పై దర్శకుడు ఓ కీలకమైన యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు. షూటింగ్ సమయంలో బాలకృష్ణ జారిపడటంతో ఆయన మోకాలికి దెబ్బ తగిలింది. దాంతో చిత్రీకరణను నిలిపివేసిన మేకర్స్ బాలకృష్ణను చికిత్స కోసం కాకినాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చిన్న సర్జరీ చేయాల్సి ఉంటుందని వైద్యులు చెప్పారు. అభిమానులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. తొందరలోనే కోలుకొని తిరిగి షూటింగ్‌లో జాయిన్ అవుతారు" అని గోపీచంద్ మలినేని ఈ ట్వీట్‌లో పేర్కొన్నారు. కాగా గతంలో లయన్, లెజెండ్‌తో పాటు సుల్తాన్ సినిమా షూటింగ్‌లలోనూ బాలకృష్ణ గాయపడ్డారు.



# పూజాకు సారీ చెప్పిన డైరెక్టర్.. ఎందుకంటే



పూజా హెగ్డేకు జననాయగన్ డైరెక్టర్ హెచ్ వినోథ్ సారీ చెప్పాడు. మూవీ ప్రమోషన్స్‌లో ఆయన తాజాగా మాట్లాడుతూ.. జననాయగన్‌లో పూజా హెగ్డే జర్నలిస్ట్ రోల్‌లో నటిస్తుంది. కథ రాసేటప్పుడు ఆమెకు సినిమాలో ఎక్కువ సీన్లు ఉన్నాయి. పూజా యాక్టింగ్ టాలెంట్‌ను దృష్టిలో పెట్టుకొని కొన్ని ఛాలెంజింగ్ పోర్షన్స్ రాశాం. ఆ సన్నివేశాలు విని ఆమె చాలా ఎగ్జైట్ అయ్యింది. కానీ సినిమా లెంగ్త్‌తో పాటు కొన్ని నిర్మాణ పరమైన పరిమితుల కారణంగా రోల్ లెంగ్త్ తగ్గించాల్సి వచ్చింది. అందుకే పూజాకు సారీ చెబుతున్నా అని హెచ్ వినోథ్ చెసిన కామెంట్లు వైరల్ అవుతోన్నాయి. కాగా ఈ మూవీ ఈనెల 23న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# రష్మిక కోసం సెంటిమెంట్‌కు బ్రేక్

తన తొలి మూవీ ఆర్య నుంచి ఇప్పటికీ తాను దర్శకత్వం వహించిన సినిమాల్లో హీరోయిన్లను రిపీట్ చేయలేదు సుకుమార్. రామ్‌చరణ్ హీరోగా తెరకెక్కుతున్న ఆర్‌సీ 17తో ఫస్ట్ టైమ్ ఆ సెంటిమెంట్‌ను పక్కనపెట్టబోతున్నట్లు సమాచారం. పుష్ప, పుష్ప-2లో రష్మికను హీరోయిన్‌గా తీసుకొని తర్వాత ఫస్ట్‌టైమ్ రామ్‌చరణ్ మూవీలో ఆమెనే తీసుకోబోతున్నారట. ఈ పాన్ ఇండియన్ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక ఫైనల్ అయినట్లు సమాచారం. తొలుత కృతి సనన్‌ను కథానాయికగా తీసుకోవాలనుకొని ఆమెపై ఓ లుక్ టెస్ట్ చేశారట. ఆ తర్వాత రుక్మిణి వసంత్ సైతం ఆడిషన్‌కు అటెండయినట్లు సమాచారం. చివరికి రశ్మికనే ఫైనల్ అయిందట. ఆమె కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. ఈ మూవీ పూజా కార్యక్రమాలను సెప్టెంబర్‌లో నిర్వహించబోతుండగా అక్టోబర్ లేదా నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలుకాబోతున్నట్లు సమాచారం.



# రీతూ బ్రేకప్ చెప్పేసిందా?



తన లవ్‌స్టోరీకి బ్రేకప్ చెప్పి వార్తల్లో నిలిచిన అనుపమ పరమేశ్వరన్ బాటలోనే మరో టాలీవుడ్ హీరోయిన్ నడుస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మెగా హీరోతో తన లవ్‌స్టోరీకి బ్రేకప్ చెప్పినట్లు సోషల్ మీడియాలో ట్వీట్స్ , పోస్టులు దర్శనమిస్తున్నాయి. ఆమె ఎవరో కాదు పెళ్లి చూపులు హీరోయిన్ రీతూవర్మనే. ఈ బ్యూటీ ఉప్పెన హీరో వైష్ణవ్‌తేజ్‌తో డేటింగ్‌లో ఉన్నట్లుగా చాలా కాలంగా వార్తలొస్తున్నాయి. కాగా ఓ కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టబోతున్నానంటూ ఇటీవల రీతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. దీనికి అందరి కంటే ముందే వైష్ణవ్‌తేజ్ లైక్ కొట్టడం ఆసక్తికరంగా మారింది. అయితే వీరు మనస్పర్థల కారణంగా విడిపోయారన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని అంటున్నారు. కెరీర్‌ను దృష్టిలో పెట్టుకొనే సైలెంట్‌గా ఉంటున్నట్లు చెబుతున్నారు. మెగా కోడలు లావణ్య త్రిపాఠికి రీతూ క్లోజ్ ఫ్రెండ్ కాగా ఆమె ద్వారానే వీరి లవ్‌స్టోరీ మొదలైనట్లు సమాచారం. ఈ వార్తలపై రీతూతో పాటు వైష్ణవ్ ఇప్పటివరకు రియాక్ట్ కాలేదు.

# కన్నీళ్లు పెట్టుకున్న సిద్ధార్థ్



హీరో సిద్ధార్థ్ ఎమోషనల్ అయ్యారు. ఆపరేషన్ సఫేద్ సాగర్ వెబ్‌సిరీస్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌లో స్టేజ్‌పైనే కన్నీళ్లు పెట్టుకున్నాడు. కార్గిల్ వార్‌లో కన్నుమూసిన స్క్వాడ్రన్ లీడర్ అజయ్ ఆహుజా పాత్రలో నటించాడు. అజయ్ ఆహుజా సతీమణి అల్కా స్టేజ్‌పై మాట్లాడుతున్న సమయంలో సిద్ధార్థ్ స్టేజ్‌పైనే ఏడ్చేశాడు. తొలుత అజయ్ ఆహుజా పాత్రలో నటించడానికి భయపడ్డానని అన్నాడు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వీరుడి పాత్రకు న్యాయం చేయలేననే భయం కలిగిందని చెప్పారు. ఏవైనా తేడాలు వస్తే విమర్శలు, వివాదాలు వస్తాయి అని చెప్పుకొచ్చారు. కాగా ఆగస్ట్ 7 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ఈ వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.